ఆ పనులు వదిలేయండి..

- ఎమ్మెల్యే చెప్పిండంటూ రామగుండం బల్దియా కాంట్రాక్టర్ హుకూం
- బక్రీద్ వేడుకల టెండర్‌కు స్కెచ్
- అయోమయంలో చోటామోటా కాంట్రాక్టర్లు



కాంట్రాక్టర్ పంపిన మెసేజ్

కోల్‌సిటీ, మే 27: రామగుండం నగర పాలక సంస్థలో పలుకుబడి ఉన్న కాంట్రాక్టర్లదే హవా నడుస్తుంది. కార్పొరేషన్‌లో పిలిచిన ప్రతి టెండర్‌నూ దక్కించుకునేందుకు బడా కాంట్రాక్టర్లు స్కెచ్ వేస్తున్నారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే పేరు వాడుకుంటూ పనులు దక్కించుకుంటు న్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆన్‌లైన్ టెండర్లలో ఎవరూ పాల్గొనకుండా మర్యాదగా హెచ్చరిస్తున్నారు. తాజాగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో బక్రీద్ పండుగ సందర్భంగా వేడుకలకు సంబంధించి ఏర్పాట్ల కోసం నగర పాలక సంస్థ ఆన్‌లైన్ టెండర్లు పిలిచింది. కార్పొరేషన్ సాధారణ నిధుల కింద పనులు పనుల కోసం ఈనెల 23న రూ.4.96 లక్షల అంచనా వ్యయంతో ఆన్‌లైన్ టెండర్ పిలిచింది. అలాగే రూ.4.97 లక్షల అంచనా వ్యయంతో మరో టెండర్‌ను పిలిచారు. . ఈ పనుల టెండర్ దాఖలుకు 30వ తేదీ వరకు గడువు ఉంది. ఈ పనుల కోసం టెండర్లు వేద్దామనుకున్న చోటామోటా కాంట్రాక్టర్లకు పెద్ద చిక్కే వచ్చి పడింది. ఐతే గత సంఘటనలు పునరావృతం గాకుండా ఈసారి ఆ పనులను మైనార్టీ వారికి అప్పగించేందుకు స్థానిక ఎమ్మెల్యే నిశ్చయించాడనీ, కావునా ఆన్‌లైన్ టెండర్‌లో ఎవరు పాల్గొనకుండా ఆ పనులను వదులుకోవాలంటూ మంగళవారం ఓ కాంట్రాక్టర్ తోటి కాంట్రాక్టర్లకు సందేశాలు పంపించడం మరో చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్ టెండర్లను ఆఫ్‌లైన్‌గా మార్చే ప్రయత్నం జరుగుతుంది. దీనితో చోటామోటా కాంట్రాక్టర్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. చిలికి చిలికి గాలివానగా మారకముందే స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని చోటా కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

టీఏ తీరుపై 'ఉపాధి' కూలీల ఆందోళన

జూలపల్లి, మే 27 : ఉపాధి హామీ పథకం టీఏ తీరుపై కూలీలు కన్నెర్ర చేశారు. అసభ్య పదజాలంతో అవమానిస్తున్న టీఏ వైఖరి మార్చుకోకపోతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జూలపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాల్వలో మంగళవారం దాదాపు 60 మంది కూలీలు చెత్తా చెదారం, చెట్లు, ముళ్లపొదల తొలగింపు పనులు చేపడుతున్నారు. పని ప్రదేశంలో టీఏ దుర్భాషడారని ఆరోపించారు. ఈ క్రమంలో పనులు వదిలి పెట్టి ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి ధర్నా చేశారు. టీఏ తీరును తప్పుపడుతూ మహిళలు నిలదీశారు. మండుటెండల్లో పనులు చేస్తున్న తాము కొంతసేపు విశ్రాంతి తీసుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. టీఏపై చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని కూలీలు స్పష్టం చేశారు. కొంత మంది కూలీలకు తన తీరు నచ్చక వక్రీకరిస్తున్నారని టీఏ శ్రీకర్ వివరణ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి రూ. 3 వందల దాకా కూలీ వచ్చేలా పని చేయాలని చెప్పానే తప్ప దురుసుగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కొలతల ప్రకారం పనులు చేయాలని చెబితే పట్టించుకోవడం లేదని తెలిపారు.

స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పని సరి

- డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి, మే27: స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి స్పష్టం చేశారు. స్కానింగ్ మిషన్ ఉన్న ప్రైవేట్ దవాఖానలు పీసీపీ ఎన్‌డీటీ చట్టం 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పీసీపీ ఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు డీఎంహెచ్ మాట్లాడుతూ, జిల్లాలో 31 స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ ఉందని చెప్పారు. రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్న ట్లు పేర్కొన్నారు. గోదావరిఖనిలోని లోటస్, పెద్దపల్లిలోని తిరుమల దవాఖాన న్యూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. సలహా కమిటీ పరిశీలించి జిల్లా అప్రోప్రియేట్ అథారిటీకి పంపినట్లు తెలిపారు. సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ వీ వాణిశ్రీ, గైనకాలజిస్ట్ స్రవంతి, పిడియాట్రిషియన్ రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ కావేటి రాజగోపాల్, ఇన్‌చార్జి డీపీఆర్వో జగన్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో పీఎఫ్‌పై అవగాహన సదస్సు

జ్యోతినగర్, మే 27: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళ వారం ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో పీఎఫ్‌పై అవగాహన సదస్సు జరిగింది. కరీంనగర్ పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి నరేశ్, ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్ సమస్యలపై అవగాహన కల్పించారు. పుట్టిన తేదీలో మార్పులు, కాంట్రాక్టర్లు సరిగా పీఎఫ్ డబ్బులు చెల్లించకపోవడం, కార్మికుడు మారినప్పుడు ప్రస్తుత పీఎఫ్ నెంబర్ కాకుండా పాత నెంబర్‌పై డబ్బుల జమ, 58ఎళ్ల కార్మికులకు పెన్షన్ రాకపోవడం, గత సర్వీస్ సర్టిఫికెట్లలో ఇంటిపేరు లేకపోవడం, బదిలీ కాకపోవడం, మ్యాన్‌వెల్ పద్ధతిలో ఉన్న పీఎఫ్ డబ్బులు ప్రస్తుత పీఎఫ్ నెంబర్‌కి జమచేయడకపోవడం, తదితర పీఎఫ్‌పై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ అవగాహన కల్పించారు. ఇక్కడ =కార్మిక సంఘాల నాయకులు నాంసాని శంకర్, భూమల్ల చందర్, చిలుకల శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

ఎం ఎల్ పురం శాఖ (08901)
FCI క్రాస్, జ్యోతి నగర్, NTPC, రామగుండం, పిన్-505215

Lr No.08901/2025/SARFAESI/2025-2026/001 తేది: 03.04.2025

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ వారికి: రుణగ్రహీత:
1. **శ్రీ మేకల సతీష్ తండ్రి శ్రీ మల్లయ్య**, ఇం.నెం.22-7-3, ఖాజిపల్లి NTPC, రామగుండం, జిల్లా పెద్దపల్లి- 505215, మొబైల్ నెం.9959037444.
2. **శ్రీమతి మేకల రోజా రాణి భర్త మేకల సతీష్**, ఇం.నెం. 7-2-533/113/2, గంగానగర్ NTPC, రామగుండం, జిల్లా పెద్దపల్లి- 505215, మొబైల్ నెం.9912675284/ 8106989558.

కో-ఆబ్లిగెంట్స్/గ్యారంటార్(లు)/తనఖాదారు(లు): 1. బండి తిరుపతి తండ్రి రాజయ్య, Q.No. T2-429, గంగా నగర్ రామగుండం, పెద్దపల్లి జిల్లా-505209, ఫోన్ నెం.9949206569.
2. కుక్కల సమ్మయ్య తండ్రి కుక్కల ఐలయ్య, ఇం.నెం.8-4-631, రాంనగర్, రామగుండం, పెద్దపల్లి జిల్లా-505209, ఫోన్ నెం.8790204072.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందులో చిరునామాదారు నెం. 1 అయిన మీరు మా **ఎం ఎల్ పురం శాఖ (08901)** నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయి/వాయిదా/వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా **29-03-2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి 03-04-2025 నాటికి **రూ. 37,87,799.17 (ముప్పై ఏడు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల తొంబై తొమ్మిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)**. పైన తెలిపిన ఖాతాలో నెం.1 అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఖాతా నెం. & వసతి	NPA తేదీ నాటికి అనగా 03-04-2025 నాటికి బకాయి మొత్తం (రూ. లలో)	వర్తింపని వడ్డీ 03-04-2025 వరకు (రూ. లలో)	అపరాధ వడ్డీ (సింపుల్) (రూ. లలో)	బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ఛార్జీలు (రూ. లలో)	NPA తేదీ అనగా 03-04-2025 నుండి అందిన క్రెడిట్స్	03-04-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు (రూ. లలో)
268830100004605	37,87,799.17	0.00	0.00	0.00	0.00	37,87,799.17

మొత్తం బకాయిలు: రూ. 37,87,799.17 (ముప్పై ఏడు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల తొంబై తొమ్మిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే).

శ్రీ మేకల సతీష్ తండ్రి శ్రీ మల్లయ్య నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు డాక్యుమెంట్లు 29.03.2018న బ్యాంకు పేరున డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేశారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

తనఖాపెట్టబడిన స్థిరాస్తి దిగువ వివరించబడినది

సర్వే నెం.278లో మున్సిపల్ ఇంటి నెం.22-7-2/ఎ/3 కలిగిన ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు యావత్తు, విస్తీర్ణం 242.00 చ.గజాలు లేదా 202.34 చ.మీటర్లు, అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్డ్ ప్లింత్ ఏరియా 1028.16 చ.అ. ఇల్లు మరియు 48.00 చ.అ. ఆర్‌సిసి రూఫ్ టాయిలెట్స్. పైన ఆస్తి మేకల సతీష్ తండ్రి మల్లయ్యకు చెందినది, మరియు ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటుగా 03-04-2025 నాటికి **రూ. 37,87,799.17 (ముప్పై ఏడు లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల తొంబై తొమ్మిది రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)**ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

ప్రచురణ తేది: 27-05-2025, ప్రదేశం: గోదావరిఖని, చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

తేమ పేరిట కొనుగోలులో జాప్యం

- అకాల వర్షానికి తడిసిన వడ్లు
- ఆందోళనలో ధూళికట్ట రైతులు

తడిసిన వడ్లను చూపుతున్న రైతులు

కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబెడుతున్న రైతులు

ఎలిగేడు,మే 27 :యాసంగి కోతలు సీజన్ ప్రారంభం నుంచి రైతులు ధాన్యం విక్రయించుకు నేందుకు నానా అవస్థలు పడుతున్నారు. తేమ, మట్టి, తాలు ఇతర కొర్రీలు పెడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మండలంలోని ధూళికట్ట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇ బ్బందులు తప్పడం లేదు. కొనుగోలులో జాప్యం వల్ల ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు వడ్లు నీళ్ల పాలయ్యాయని రైతులు లబోదిబో మంటున్నారు. భారీ వర్షానికి నీటి ప్రవాహంలో వడ్లు కొట్టుకు పోయాయనని కన్నీరు మున్నీరయ్యారు. 20రోజులుగా కొనుగోలు కేంద్రంలో నే ధాన్యం కుప్పలు పోసుకుకొని పడిపోసుకుని ఉన్నామనీ, తేమశాతం రాలేదంటూ ఏదో ఒక సాకుతో ధాన్యం కొనుగోలు చేయకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురిచేశారన్నారు. వర్షాలు పడతాయన్న ముందస్తు సమాచారం వాతావరణ శాఖవారు ఇచ్చినా కూడా కొనుగోళ్లు చేయకుండా జాప్యం చేయడంలో రైతులపై ప్రభుత్వానికి, అధికారులకు ఉన్న జాగరూకత అర్థమవుతుందని, ధాన్యం పూర్తిగా తడిసి పోవడంతోపాటు ధాన్యం కొట్టుకు పోయిందని, జరిగిన నష్టాన్ని పూర్తిగా ప్రభుత్వం భరించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

గోదావరిఖని, మే 27: సింగరేణి జవహల్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆర్జీ-1 ఏరియా సింగరేణి, మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రభావిత ప్రాంత పిల్లల కోఎసం ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. చివరి రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-1 ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్ పాల్గొని క్రీడాకారుల కు టీషర్ట్‌లు పంపిణీ చేశారు. పలు అంశాల్లో నెల రోజుల పాటు శిక్షకులతో 150మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసి యేషన్ చీఫ్ కోర్డినేటర్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏఐటీ యూసీ బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీఎంవోఏ అధ్యక్షుడు పెరుమాళ్ళ శ్రీనివాస్, సీనియర్ పీవో హన్మంతరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేశ్, కోర్డి నేటర్ బీ సంతోష్ రెడ్డి, కోచ్‌లు షబాన, సంపత్, శ్రీనివాస్, మొండయ్య, తిరుపతి, అనిల్ ఉన్నారు.

స్నేహితుల ఔదార్యం

పెద్దపల్లి టౌన్, మే 27: పెద్దపల్లికి చెందిన లక్ష్మీరాజం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి 1987-88 బ్యాచ్(చిన్ననాటి)మిత్రులు కలిసి రూ. 50వేలు పోగు చేశారు. ఆ మొత్తాన్ని పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాధిత కుటుంబానికి బాండ్ అందించారు. ఇక్కడ చిన్ననాటి మిత్రులు యెల్లంకి శ్రీనివాస్, కజ్జపు భగవాన్, సాదుల శ్రీనివాస్, మంచాల సతీశ్, కేశెట్టి రవీందర్, రామిల్ల బాపు,బత్తుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమణ, జావిద్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

30న గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

రామగిరి, మే 27ః సింగరేణిలో తరచుగా విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులకు ఈనెల 30న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఏపీఏ జీఎం కే.నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పని చేస్తు నిర్దేశిత మస్టర్ల కంటే తక్కువ హాజరుశాతం పడిన ఉద్యోగులు సెంటినరీ కాలనీ లోని సీఎన్‌సీఓఏ క్లబ్‌లో ఉదయం 9 గం.ల నుంచి జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

దాడి అమానుషం

ఓదెల, మే 27: సిరిసిల్ల మాజీ మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమని కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ పేర్కొన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన అని చెప్పుకుని గద్దె ఎక్కిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రౌడీ పాలన చేస్తూ ప్రశాంతంగా ఉన్న బీఆర్ఎస్ నాయకుల పై దాడి సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించి దాడులకు దిగడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ పై దాడులకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు.

ఆర్జీ-2 జాగృతి కోఆర్డినేటర్‌గా రత్నాకర్


రత్నాకర్‌కు కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ కవిత

యైటింక్లయిన్‌కాలనీ, మే 27 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా తెలంగాణ జాగృతి కోఆర్డినేటర్‌గా ఓసీపీ-3లో పని చేస్తున్న కట్కూరి రత్నాకర్ రెడ్డి ని సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హైదరాబాదులో సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్‌లో పని చేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించింది. ఇందులో సింగరేణి తెలంగాణ జాగృతిని ప్రకటిస్తూ సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్‌లకు కోఆర్డినేటర్లను నియమించింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంతో సమన్వయం చేసుకుంటు సింగరేణి తెలంగాణ జాగృతి పని చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.

చోరీ కేసులో 10నెలల జైలు

ఓదెల, మే 27: గుంపుల గ్రామంలోని రామభద్ర ఆలయంలోని హుండీలను దొంగతనం చేసిన కేసులో 10 నెలల జైలు శిక్ష, రూ. 2వందల జరిమానా విధిస్తూ సుల్తానాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి గణేశ్ తీర్పు ఇచ్చినట్లు పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపారు. ఈ కేసులో బొబ్బిలి సదానందం (గుంపుల), పొన్నాల శివశంకర్ (పాల్వంచ)లపై నేరం రుజువు కావడంతో 10నెలల జైలు శిక్ష, రూ. 2వందల జరిమానా విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. దొంగతనం కేసులో శిక్ష పడేలా కృషి చేసిన ఎస్ఐ రమేశ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డిలను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ అభినందించారు.

హెచ్‌ఎంను అభినందించిన జీఎం

గోదావరిఖని, మే 27: సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ 2 హెచ్‌ఎం బీ సంతోశ్ నూతనంగా పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టడంతో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ అభినందించారు. హెచ్‌ఎంగా సంతోశ్ బాధ్యతల స్వీకరణతో మంగళవారం ఆర్జీ-1 జీఎంను జీఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశాడు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

రామగిరి : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్

రామగిరి, మే 27: మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లతోపాటు జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి కొండవేన ఓదెలు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం ఓదెలును మంగళవారం రామగిరి పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పెండింగ్ బిల్లులు అడిగినందుకు ఇవ్వకపోగా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పట్ల మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. నాడు అక్రమ అరెస్టులను ఖండించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అధికారంలో ఉంటే ఒక మాట, లేకుంటే మరో మాటనా అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ధర్మారం మే 27 : మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ధర్నాకు తరలి వెళ్లకుండా తాజా మాజీ సర్పంచ్ లు చెనెల్లి సాయికుమార్, జనగామ అంజయ్య, గంధం వరలక్ష్మీనారాయణ, రెడపాక ప్రమీల శ్రీనివాస్, సాగంటి తార కొండయ్యతో పాటు గుర్రం మనీషారెడ్డి తండ్రి మోహన్‌రెడ్డిని తెల్ల వారుజామున పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మధ్యాహ్నం వారిని వ్యక్తిగత పూచికత్తు కింద పోలీసులు వదిలివేశారు.

త్వరలో లబ్ధిదారులకు ఇండ్లు అందజేస్తాం

పెద్దపల్లి టౌన్, మే 27: జూన్ 2న డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణరావు తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి చందపల్లి, హనుమంతుని పేట శివారులోని డబుల్ బెడ్రూం ఇండ్లసముదాయాలు, పరిసరాలు, రోడ్లను మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జూన్ 2న, తెలంగాణ అవతణ రోజు నాడు జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అప్పగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఏఈ సతీశ్, మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, నెత్తెట్ల స్వరూప-కొమురయ్య,పట్టణ అధ్యక్షుడు భూషణవేని సురేశ్‌గౌడ్, ఉన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

గోదావరిఖని/కోల్‌సిటీ, మే 27: గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌లో అభివృద్ధి పనులకు స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ నుంచి జీడీకే-2వ గని ఎస్‌టీపీ వరకు అమృత్-2 పథకం ద్వారా రూ.20 కోట్ల వ్యయంతో రెండు కి.మీ పొడవైన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అలాగే స్థానిక 41వ డివిజన్ గాంధీనగర్‌లో ఎస్‌డీఎఫ్ ప్రత్యేక నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఈఈ రామన్, డీఈ నాయక్, మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్‌కుమార్, బొంతల రాజేష్, ఎండీ ముస్తఫాతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేశ్, పెద్దెల్లి ప్రకాశ్, పీ.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, మే27: మీ సేవ కేంద్రాల సమస్యలపై తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు మంగళవారం వినతి పత్రం సమ ర్పించారు. గ్రామపంచాయతీలలో లిఖిత పూర్వకంగా జారీ చేస్తున్న బర్త్, డెత్ రిక్వెస్ట్, నాన్ అవైలబులిటీ బర్త్ సేవలు నిలుపుదల చేయాలని, మీ సేవ కేంద్రాలకు త్వరితగతిన ఆధార్ సేవలు అందించేవిధంగా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నగునూరి శ్రీనివాస్ ,బండారి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అట్టెం రాజేందర్, మిట్టపల్లి శ్రీనివాస్, పొన్నం నవీన్, కుమారస్వామి, నరసింహాచారి,తదితరులు పాల్గొన్నారు..

మంథనిలో భారీ వర్షం

మంథని, మే 27: మంథని ప్రాంతంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో దాదాపు గంటన్నరకు పైగా భారీ వర్షం పడటంతో పాటు రాత్రంతా మోతాదులో వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా మంథని పట్టణంలోని పలు వార్డుల్లో లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు రోడ్ల పై ప్రవహించాయి. భారీగా కురిసిన వర్షానికి గంటకు పైగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. స్థానిక ఏఎంసీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చివరి దశలో ఉన్న ధాన్యం తడిచిపోయింది. దీంతో రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

పెద్దపల్లి, మే27: జిల్లాలో వచ్చే నెల 2న రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరుగుతాయని, జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ముఖ్య అతిథి అందించే సందేశానికి సంబంధించి శాఖల వారిగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా ఈనెల 28న అందించాలని అధికారులకు సూచించారు.ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, డీసీపీ కరుణాకర్, ఏసీపీ కృష్ణ, కలెక్టరేట్ సీ విభాగం సూపరింటెండెంట్ బీ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి రూరల్, మే 27: దివ్యాంగులు ట్రై సైకిళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైసైకిళ్లకోసం అర్హులై ఉండి ఆసక్తి కల్గిన వారు జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సదరం సర్టిఫికేటెట్‌తో ధదరఖాస్తు చేసుకుంటే ట్రైసైకిల్ ఇస్తారని, ఈ అవకాశాలన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 70137 55418లో సంపదించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, మే27: పట్టణంలో రోడ్డు వెడల్పు, ఇతర మరమ్మత్తుల కారణంగా పోలీస్ స్టేషన్, ఎస్‌బీఐ, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, జండా ఏరియాలో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్లు పెద్దపల్లి ఏడీఈ సిహెచ్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గురుకుల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

పెద్దపల్లి కమాన్/ధర్మారం/సుల్తానాబాద్‌రూరల్, మే 27: జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదివిన, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సోషల్ వెల్ఫేర్ సొసైటీ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఎస్‌కే దేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, డిగ్రీ పూర్తి చేసిన, ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న వారు 18 -25 ఏళ్ల లోపు ఉండి, సోషల్ వేల్ఫేర్ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు శిక్షణకు అర్హులని వివరించారు. విద్యార్హతలు, ఆసక్తిని బట్టి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. జూన్‌లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జిల్లాలోని ఆయా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

టీబీజీకేఎస్ క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు

గోదావరిఖని, మే 27: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి యూనియన్‌లో జరిగే క్రమశిక్షణ ఉల్లంఘనలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కేంద్ర స్థాయిలో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేసినట్లు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. గత నెలలో భూపాలపల్లిలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సంఘం చైర్మన్‌గా కేతిరెడ్డి సురేందర్ రెడ్డి(ఎస్ఆర్‌పీ), సభ్యులుగా మాదాసి రామమూర్తి(రామగుండం), నూనె కొమురయ్య(భూపాలపల్లి). మీసాల మురళి(మణుగూరు)తో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. తక్షణమే కమిటీ అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

హామీలు నెరవేర్చాలని వినతి

మంథని, మే 27: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం లేఖ రాసినట్లు ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి తెలిపారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, సంక్షేమ పథకాల్లో 20% శాతం కోటా కేటాయించాలని, సంస్కృత విభాగంలో ఉద్యోగాలు కల్పించాలని విన్నవించారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ

పెద్దపల్లి రూరల్, మే 27: సబ్బితం గ్రామంలో ఇటీవల నూతనంగా ప్రతిష్టించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు గౌడ సంఘం నాయకులు మంగళవారం గుర్తించారు. దేవాలయానికి వెళ్లిన గీత కార్మిక కుటుంబాలు అందించిన సమాచారం మేరకు స్థానిక గౌడ సంఘం నాయకులు అక్కడికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. దేవాలయ హుండీని ధ్వంసం చేసిన దుండగులు ఎల్లమ్మ తల్లి విగ్రహం మెడలోని పుస్తె మట్టెలు, ముక్కు పుడకలు అపహరణకు గురైనట్లు గమనించారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గౌడ సంఘం నాయకులు సుద్దాల సతీశ్ గౌడ్ తెలిపారు.

నిబంధనలు పాటించాలి

పెద్దపల్లి, మే27: మీ సేవా కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, సిటిజన్ చార్టర్ పేర్కొన్న ఫీజు మాత్రమే తీసుకోవాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు స్పష్టం చేశారు మంగళవారం కలెక్టరేట్‌లో మీ సేవా కేంద్రాల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి ఆపరేటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో పెయింటింగ్ ఉండాలని, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసుకు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజుల్లో సర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజన్ చార్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఈడీఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యాసాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి ఓసీపీ సందర్శన

గోదావరిఖని, మే 27: ఆర్జీ-1 పరిధిలోని మూతపడిన మేడిపల్లి ఓసీపీని భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమెట్ ఛేంజ్ డైరెక్టర్ కే తరుణ్‌కుమార్ మంగళ వారం సందర్శించారు. మేడిపల్లి ఓసీపీ వ్యూపాయింట్ నుంచి మేడిపల్లి లింగాపూర్ గ్రామ రోడ్ల నిర్మాణం, సోలార్‌లైట్లు, ఆర్వో ప్లాంటును పరిశీలించారు. గనిలో రాక్టివాల్, క్వారీ ఏరియా పెన్సింగ్ నిర్మాణం, డ్రైన్స్ ప్లాంటేషన్‌లను పరిశీలన చేశారు. అనంతరం ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కండిషన్‌కు సంబంధించి స్థానిక జీఎం కార్యాలయంలో అధికారులతో పవర్‌పాయింట్ ద్వారా సమీక్ష చేశారు. మేడిపల్లి ఓసీపీకి చెందిన ఫారెస్ట్ ల్యాండ్, ప్లాంటేషన్ సెటిలింగ్ పాండ్‌ను పరిశీలించారు. గత పర్యావరణ నష్టాలకు నివారణ చర్యలను పేర్కొన్నారు. ఇక్కడ ఆర్జీ-1,2 జీఎంలు లలిత్‌కుమార్, బండి వెంకటయ్య, కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ జీఎం బీ సైదులు, ఏజెంట్ రమేశ్, కార్పొరేట్ అధికారులు రవికిరణ్, సిహెచ్ శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ఏరియా అధికారి ఆంజనేయప్రసాద్, అధికారులు రామచంద్రరావు, ధనలక్ష్మీభాయి, రాజశేఖర్, రాజిరెడ్డి, వీరారెడ్డి ఉన్నారు.

ఆవిర్భా వ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

రామగిరి, మే 26 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆర్జీ-3, ఏపీఏ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. జీఎం కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం వేడుకలకు సంబంధించిన అంశలపై అధికారులకు వివరించారు. జూన్ -2 న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను, కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో రంగు రంగుల కాగితాలతో అలంకరించాలన్నారు. సెంటినరీకాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఎదుట గల అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఎజియం పీ.శ్రీనివాసులు, ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, పర్సనల్ విభాగాధిపతి బీ సుదర్శనం, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, మేనేజర్ కేవీ రామారావు, డీజీఎం సిహెచ్ పి కాశీ విశ్వేశ్వర రావు, ఏరియా సర్వే అధికారి పీ.జనార్ధన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, అధికారులు చంద్ర శేఖర్, సుజీత్, ప్రవీణ్, సుధాకర్, నాగేశ్వరావు, కళ్యాణ్ చక్రవర్తి, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, రాజేశం, మురళీ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ కేసులు పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ మే 27 : సింగరేణిలో ఉద్యోగుల విజిలెన్స్ విచారణలో కేసులన్నింటిని వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. అశోక్ యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం ఆర్జీ-2 జీఎం కార్యాలయం ముందు నిరసన తెలిపి ఏరియా జీఎం బండి వెంకటయ్యకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. వినతి పత్రం అందించిన వారిలో సతీష్, ఎ. రాజశేఖర్, శ్రావణ్, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.